లండన్‌లో జరిగిన ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరం సదస్సులో ప్రసంగిస్తున్న కేటీఆర్

సదస్సు అనంతరం ఆక్స్‌ఫర్డ్ ప్రొఫెసర్ మాయా ట్యూడర్‌తో జరిగిన చిట్‌చాట్‌లో ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇస్తున్న కేటీఆర్

తెలంగాణ..ఒక సక్సెస్ స్టోరీ

సంకల్పం ఉన్న నాయకుడు అధికారంలో ఉంటే ఏం సాధించగలమో చెప్పడానికి నిదర్శనం: కేటీఆర్

- ప్రపంచ ఐటీ మేటి సంస్థలకు గమ్యస్థానం
- బెంగళూరును దాటి మొదటి స్థానానికి
- తలసరి ఆదాయంలో అగ్రస్థానానికి
- దేశంలోనే సక్సెస్ స్టార్టప్ రాష్ట్రంగా లక్షల మంది భవితకు రాష్ట్రంలో భరోసా
- తెలంగాణ విజయాలు అంకెలే కాదు.. ఆత్మగౌరవానికి, పట్టుదలకు ప్రతిరూపం
- 'ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరం' సదస్సులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, జూన్ 21 (నమస్తే తెలంగాణ): స్వతంత్ర భారతదేశంలో అత్యంత విజయవంతమైన స్టార్టప్ రాష్ట్రం తెలంగాణ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరో అంతర్జాతీయ వేదికపై స్పష్టంచేశారు. లక్షలాది మంది భారతీయులకు భవిష్యత్తుపై భరోసాను కల్పించిన విజయగాథ తెలంగాణ అని చాటిచెప్పారు. ప్రజల జీవితాలను మార్చాలనే సంకల్పం ఉన్న నాయకుడు అధికారంలో ఉంటే ఏం సాధించవచ్చో చూపించడానికి తెలంగాణ రాష్ట్రం ఒక నిదర్శనమని పేర్కొన్నారు. లండన్‌లోని ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో నిర్వహించిన 'ఆక్స్‌ఫర్డ్ ఇండియా ఫోరం' సదస్సులో కేటీఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ విజయాన్ని కేవలం అంకెలతోనే కాకుండా ఆత్మగౌరవానికి, పట్టుదలకు ప్రతిరూపంగా చూడాలని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రజల దశాబ్దాల ఆకాంక్ష అని గుర్తుచేశారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత అతితక్కువ కాలంలోనే ఆదర్శ రాష్ట్రంగా ఎదిగిందని తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం, ప్రపంచంలోనే అతిపెద్ద ఇన్నోవేషన్ క్యాంపస్, ప్రపంచలోనే అతిపెద్ద ఐదు దిగ్గజ టెక్ కంపెనీల ఆఫీసులకు తెలంగాణ కేరాఫ్‌గా నిలిచిందన్నారు. బటర్‌ఫ్లై ఎఫెక్ట్ మాదిరిగా కేసీఆర్ ఎఫెక్ట్ పని చేసిందని చెప్పారు. స్వతంత్ర భారతచరిత్రలో 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో సుమారు రూ.75 వేల కోట్లు జమచేసిన ఏకైక నాయకుడు కేసీఆర్ అని స్పష్టంచేశారు. దేశంలో కోటి ఇండ్లకు రక్షిత తాగునీటిని అందించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని తెలిపారు. ప్రపంచానికి భవిష్యత్తు భారత్ అని, తెలంగాణ తన విజయ ప్రస్థానాన్ని ఎప్పటికప్పుడు కొత్తగా ఆవిష్కరిస్తున్నదని భరోసా ఇచ్చారు.

తెలంగాణలో అన్నీ అతిపెద్ద ఘనతలే

ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం కాళేశ్వరం తెలంగాణలో ఉన్నదని కేటీఆర్ చెప్పారు. '2015 నుంచి 2019 మధ్య కాలంలో కేవలం నాలుగేండ్ల కాలంలోనే కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేశాం. అమెజాన్ అతిపెద్ద క్యాంపస్ అమెరికా అవతల హైదరాబాద్‌లోనే ఉన్నది. ప్రపంచంలోనే అతిపెద్ద ఇన్నోవేషన్ క్యాంపస్ టీహబ్ హైదరాబాద్‌లో ఉన్నది. ప్రపంచంలోని మూడో వంతు వ్యాక్సిన్ ఉత్పత్తి తెలంగాణలో జరుగుతున్నది. ప్రపంచంలోనే ఐదు అతి పెద్ద దిగ్గజ టెక్ కంపెనీలు హైదరాబాద్‌లో తమ అతిపెద్ద క్యాంపస్‌లను ఏర్పాటుచేశాయి. ఐటీ రంగ ఉద్యోగ కల్పనల్లో వరుసగా రెండేండ్లపాటు బెంగళూరును హైదరాబాద్ దాటేసింది. కొత్త రాష్ట్రంగా శిథిలాల నుంచి గెలుపు సౌధాలను తెలంగాణ నిర్మించింది. కొత్త ఆశలు, కొత్త లక్ష్యాలతో తెలంగాణ రాష్ట్రంగా నూతన ప్రయాణాన్ని మొదలు పెట్టాం.మేం అధికారంలోకి వచ్చిన తర్వాత 15 రోజుల్లో అనుమతులు వచ్చేలా చేశాం. ఒకవేళ 15 రోజులలోపు అనుమతులు రాకపోతే ఆ పరిశ్రమను ప్రారంభించుకోవచ్చు. దేశంలోని ఏ రాష్ట్రం లో ఇలాంటి అవకాశం లేదు' అని కేటీఆర్ పేర్కొన్నారు.

కేసీఆర్ ఎఫెక్ట్

బీఆర్ఎస్ పాలనలో వ్యక్తుల కంటే విధానాలకే అధిక ప్రాధాన్యత ఇచ్చినట్టు కేటీఆర్ గుర్తుచేశారు.

> భారతదేశంలోని 65 శాతం మంది ప్రజలు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వ్యవసాయ రంగంపైనే ఆధారపడ్డారు. అందుకే మేం వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చాం. 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో నేరుగా దాదాపు రూ.75 వేల కోట్లు జమచేసిన రాష్ట్రం దేశంలోనే కాదు ప్రపంచంలోనే ఎక్కడా లేదు. మేం తీసుకొచ్చిన ఈ పథకం అద్భుత ఫలితాలను ఇచ్చింది. -కేటీఆర్

తెలంగాణ రాష్ట్రం యాదృచ్ఛికంగా ఏర్పడలేదు

తెలంగాణ రాష్ట్రం యాదృచ్ఛికంగా ఏర్పడలేదని, దశాబ్దాల శాంతియుత, ప్రజాస్వామ్య పోరాట ఫలితమని కేటీఆర్ చెప్పారు. తెలంగాణ స్వపరిపాలనలో వాగ్దానాలను నెరవేర్చడమే కాకుండా అసాధారణ ఫలితాలను ఖాతాలో వేసుకున్నదని పేర్కొన్నారు. 'దశాబ్దాల పోరాటం తర్వాత 2014లో తెలంగాణ ఏర్పడింది. అహింసాయుతంగా జరిగిన ఒక మహాద్భుత పోరాటం తెలంగాణ ఉద్యమం. రాష్ట్రం ఏర్పడిన తర్వాత స్వతంత్ర భారతదేశంలో అద్భుతమైన ఆర్థిక పురోగతిని, ప్రగతిని చూపించిన రాష్ట్రంగా తెలంగాణ ఎదిగింది. తెలంగాణ విజయాన్ని అంకెలతో మాత్రమే చెప్పుకుంటే సరిపోదు. ఆత్మగౌరవం, పట్టుదలకు ప్రతిరూపంగా చెప్పుకోవాలి. లక్షలాది మంది భారతీయులకు భవిష్యత్తుపై భరోసాను ఇచ్చిన విజయగాథలాగా తెలంగాణను చూడాలి. సబ్బండవర్గాల భాగస్వామ్యంతో సాధించిన సమ్మిళిత వృద్ధిలాగా తెలంగాణ విజయాన్ని చెప్పుకోవచ్చు' అని కేటీఆర్ పేర్కొన్నారు.

'భారతదేశంలోని 65 శాతం మంది ప్రజలు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వ్యవసాయ రంగంపైనే ఆధారపడ్డారు. అందుకే మేం వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చాం. 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో నేరుగా దాదాపు రూ.75 వేల కోట్లు జమచేసిన రాష్ట్రం దేశంలోనే కాదు ప్రపంచంలోనే ఎక్కడా లేదు. మేం తీసుకొచ్చిన ఈ పథకం అద్భుత ఫలితాలను ఇచ్చింది. అందుకే 2014లో ధాన్యం ఉత్పత్తిలో 14వ స్థానంలో ఉన్న తెలంగాణ పంజాబ్, హర్యానాను దాటి 2022 నాటికి నంబర్‌వన్‌కు చేరింది. బటర్‌ఫ్లై ఎఫెక్ట్ గురించి చెప్పుకున్నట్టే.. కేసీఆర్ ఎఫెక్ట్ గురించి కూడా చెప్పుకోవాలి. ప్రజల జీవితాలను మార్చాలన్న సంకల్పం ఉన్న నాయకుడు అధికారంలో ఉంటే ఏం జరుగుతుంది అనడానికి తెలంగాణ విజయగాథనే నిదర్శనం. దేశంలో కోటి ఇండ్లకు శుద్ధి చేసిన తాగునీటిని అందించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ. 80 మీటర్ల సముద్రమట్టం నుంచి 618 మీటర్లకు నీటిని తీసుకెళ్లే ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకాన్ని కేసీఆర్ నేతృత్వంలో ప్రభుత్వం నాలుగేండ్లలోనే పూర్తిచేసింది. ఇన్‌ల్యాండ్ ఫిషరీస్‌లో తెలంగాణ నంబర్‌వన్ స్థానానికి ఎదిగింది. ఫ్లోరోసిస్ నిర్మూళన జరిగింది. పారిశ్రామిక అవసరాల కోసం తగినంత నీటిని అందుబాటులో ఉంచిన రాష్ట్రం తెలంగాణ. హైదరాబాద్ లాంటి నగరానికి నీటి సమస్యలు లేకుండా శాశ్వత పరిష్కారాన్ని కేసీఆర్ చూపించారు' అని కేటీఆర్ వివరించారు. అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థకు ప్రతినిధిగా తాను వచ్చానని, కలిసి పనిచేస్తే అద్భుతాలు చేయవచ్చన్నారు. ప్రపంచానికి భారతే భవిష్యత్తు అని, తెలంగాణ తన విజయ ప్రస్థానాన్ని కొనసాగిస్తుందని కేటీఆర్ పేర్కొన్నారు.

> నేను అమెరికాలో ఉద్యోగం చేస్తున్న సమయంలో నా తండ్రి తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడుతున్నారు. యువత కలిసి రావాలని, ఉద్యమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. 2006లో నా ఉద్యోగానికి రాజీనామా చేసి, నా తండ్రి నేతృత్వంలోని ఉద్యమంలో చేరాను. నా ప్రయాణంలో ఉద్యమకారుడిగా, అధికారంలో, ప్రతిపక్షంలో ఇలా ఎక్కడ ఉన్నా నాకు సంతృప్తి ఇచ్చింది. -కేటీఆర్

ఆర్థిక అభివృద్ధి, సంక్షేమానికే ప్రాధాన్యం

ఉపన్యాసం అనంతరం ఆక్స్‌ఫర్డ్ ప్రొఫెసర్ మాయా ట్యూడర్‌తో కేటీఆర్ చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెతోపాటు సభికులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. రాజకీయాల్లోకి ఎలా వచ్చారన్న ప్రశ్నకు సమాధానం ఇస్తూ 'నేను అమెరికాలో ఉద్యోగం చేస్తున్న సమయంలో నా తండ్రి తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడుతున్నారు. యువత కలిసి రావాలని, ఉద్యమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఆయనను చూసి నేను స్ఫూర్తి పొందాను. 2006లో నా ఉద్యోగానికి రాజీనామా చేసి, నా తండ్రి నేతృత్వంలోని ఉద్యమంలో చేరాను. అప్పటి నుంచి ఇప్పటివరకు నా ప్రయాణంలో ఉద్యమకారుడిగా, అధికారంలో, ప్రతిపక్షంలో ఇలా ఎక్కడ ఉన్నా నాకు సంతృప్తి ఇచ్చింది' అని పేర్కొన్నారు. నియోజకవర్గాల పునర్విభజన అంశంపై అడిగిన ప్రశ్నకు కేటీఆర్ వివరంగా సమాధానం ఇచ్చారు. ఎవరికీ నష్టం కలగకుండా జీడీపీ ప్రతిపాదికన పునర్విభజన జరపాలని డిమాండ్ చేస్తున్నామని చెప్పారు. దీనికి ఉత్తరాది రాష్ట్రాలు ఒప్పుకోకపోయినా, తాము వాయిస్‌ను వినిపించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. పాలనాపరంగా అత్యధిక ప్రాధాన్యత ఇచ్చే రెండు అంశాలను వివరించాలని కోరగా.. 'ఆర్థిక అభివృద్ధితోపాటు సంక్షేమాన్ని కొనసాగించడమే నా ప్రాధాన్యత' అని కేటీఆర్ పేర్కొన్నారు. పెట్టుబడులను ఆకర్షిస్తూ, ఉద్యోగాలు, సంపదను సృష్టించాలని, దానిని సమాజంలో అవసరమైనవారికి పంచిపెట్టడం ద్వారా వారి అభివృద్ధికి బాటలు వేయాల్సి ఉంటుందని తెలిపారు. ఇక.. దేశ రాజకీయాల్లో మహిళల పాత్రపై అడిగిన ప్రశ్నకు కేటీఆర్ సమాధానం ఇస్తూ 'రాజకీయాల్లో 40 శాతం సీట్లు మహిళలకు ఇస్తే అద్భుతాలు చేయగలుగుతారు' అని అభిప్రాయపడ్డారు. రాబోయే భవిష్యత్తులో ఇది సాధ్యమయ్యే అవకాశమున్నదన్నారు. తనకు ఇప్పుడు 48 ఏండ్లు అని, ఇంకో 25 ఏండ్లు ఆరోగ్యంగా ఉంటానని భావించినా, అప్పటిలోగా రాజకీయాల్లో మహిళా సాధికారతను చూస్తానన్న నమ్మకం తనకు ఉన్నదన్నారు. రైతుబంధు విజయవంతమైందా? అని అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ 'మేము ఈ పథకాన్ని అమలు చేయాలని అనుకున్నప్పుడు రెండు రకాల వాదనలు వినిపించాయి. ఒకటి.. రైతులకు నేరుగా డబ్బులు ఇవ్వకుండా విత్తనాలు, ఎరువుల సబ్సిడీ తదితర మార్గాల్లో అందించాలని సూచనలు వచ్చాయి. రెండోది రైతులకు నేరుగా డబ్బులు ఇచ్చి, వాటిని ఎలా ఖర్చు చేయాలన్నది వారికే వదిలేయాలని మరికొందరు చెప్పారు. అందుకే మేం ప్రజలను నమ్మాం. రైతుబంధుతో మేం అనుకన్నది సాధ్యమైంది. 70 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి సుమారు 9 బిలియన్ డాలర్ల డబ్బు జమచేశాం. ఫలితంగా ఒకప్పుడు 60 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిన చోటే ఇప్పుడు 3 కోట్ల టన్నులు ఉత్పత్తి అవుతున్నది. తలసరి ఆదాయంలో 14వ స్థానం నుంచి అగ్రస్థానానికి చేరుకున్నాం' అని కేటీఆర్ పేర్కొన్నారు.

లోకం పోకడ



నీళ్లులేక పంటలు పండక,
పండిన పంటకు గిట్టుబాటుధర రాక వాళ్ల
జీవితమే 'శీర్షాసనం' వేసిందట సార్!

వానా కాలం

	గరిష్ఠం	కనిష్ఠం
ఆదిలాబాద్	38.0°c	25.0°c
నల్లగొండ	37.5°c	23.8°c
మెదక్	37.1°c	27.8°c
ఖమ్మం	36.0°c	27.0°c
వరంగల్	36.0°c	25.0°c
కరీంనగర్	36.0°c	27.0°c
రంగారెడ్డి	35.6°c	21.8°c
హైదరాబాద్	35.4°c	24.1°c
నిజామాబాద్	34.5°c	25.5°c
మహబూబ్‌నగర్	34.0°c	23.0°c

25వరకు తేలికపాటి వర్షాలు

వెల్లడించిన హైదరాబాద్ వాతావరణ కేంద్రం

హైదరాబాద్, జూన్ 21 (నమస్తే తెలంగాణ): బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం, నైరుతి రుతుపవనాల ప్రభావంతో రాష్ట్రంలో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని హైదరాబాద్ వాతావరణ కేంద్రం శనివారం ఒక ప్రకటనలో వెల్లడించింది. ఆదివారం నుంచి ఈనెల 25 వరకు కొన్ని జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశమున్నట్టు పేర్కొన్నది. శనివారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన మోస్తరు వర్షం కురిసినట్టు వెల్లడించింది. ఖమ్మం జిల్లాలో గరిష్ఠంగా 37.4 డిగ్రీలు, మహబూబ్‌నగర్ జిల్లాలో కనిష్ఠంగా 30.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్టు తెలిపింది. ఆది, సోమ, మంగళవారాల్లో ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయని వెల్లడించింది.

నైరుతి సీజన్‌లో 43శాతం లోటు వర్షపాతం

నైరుతి రుతుపవనాల సీజన్ ప్రారంభమైన మూడు వారాలు గడిచిచా.. రాష్ట్రంలో 43%లోటు వర్షపాతం నమోదైనట్టు వాతావరణశాఖ తెలిపింది. ఈనెల 1నుంచి శనివారం వరకు రాష్ట్రంలో వర్షపాతం 88.9 మి.మీ ఉండగా.. ఇప్పటివరకు 50.7 మి.మీ వర్షపాతమే నమోదైనట్టు పేర్కొన్నది. రాష్ట్రంలోని 33 జిల్లాల పరిధిలోని 621 మండలాల్లో కేవలం 17మండలాల్లో మాత్రమే 60శాతానికి పైగా వర్షపాతం నమోదైనట్టు వెల్లడించింది. గడిచిన 24 గంటల్లో వనపర్తి జిల్లా పెబ్బేరులో 2.30 సెం.మీ, మహబూబ్‌నగర్ జిల్లా కౌకుంట్లలో 1.81 సెం.మీ, నాగర్‌కర్నూల్ జిల్లా లింగాలలో 1.67 సెం.మీ, కొల్లాపూర్‌లో 1.54 సెం.మీ, నిజామాబాద్ జిల్లా నవీపేట్‌లో 1.66 సెం.మీ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడులో 1.61 సెం.మీ చొప్పున వర్షపాతం నమోదైనట్టు వాతావరణశాఖ వెల్లడించింది.

నేత కార్మికుడి ఆత్మహత్య

ఉపాధి లేక.. కుటుంబం గడవక
అనారోగ్యానికి తోడు అప్పులభారం
సిరిసిల్ల జిల్లా కేంద్రంలో విషాదం

వలస రమేశ్ (ఫైల్)

సిరిసిల్ల తెలంగాణ చౌక్, జూన్ 21: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మరో నేత కార్మికుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఉపాధి లేక.. కుటుంబం గడవకపోగా పైగా అనారోగ్యం.. దీనికితోడు అప్పుల భారంతో మనస్తాపం చెంది బలవన్మరణానికి పాల్పడ్డాడు. సిరిసిల్ల టౌన్ ఎస్సై శ్రీనివాస్‌రావు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని సుందరయ్యనగర్‌కు చెందిన వలస రమేశ్(45) నేత పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. రెండేండ్ల క్రితం కాలు విరగ్గా, వైద్యం కోసం అప్పుచేశాడు. అప్పటినుంచి ఆరోగ్యం సహకరించకపోవడం, పనిచేయలేని స్థితిలో ఉండటంతో మద్యానికి బానిసయ్యాడు. సుమారు రూ.4 లక్షల వరకు అప్పులు చేయగా, అవి ఎలా తీర్చాలో తెలియక మనోవేదనకు గురయ్యాడు. ఈ క్రమంలో జీవితంపై విరక్తిచెంది శనివారం పట్టణంలోని కార్గిల్‌లేక్‌లో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య లావణ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

అటవీశాఖ అధికారుల దాడిలో దుస్తులు చిరిగిన మహిళను చూపుతున్న తోటి మహిళలు (ఫైల్)

గిరిజన మహిళలపై దాడి దుర్మార్గం

- చీరలు చింపి కొట్టడం కాంగ్రెస్ సర్కార్ దారుణాలకు నిదర్శనం
- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారమదంతో రాక్షసత్వం
- రాహుల్, ఖర్గే క్షమాపణ చెప్పాలి : మాజీ మంత్రి కేటీఆర్ డిమాండ్
- బాధితులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా

> తనను ప్రశ్నించిన మహిళలను వివస్త్రలను చేస్తానని అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన రేవంత్‌రెడ్డి పాలనలో ఇలాంటి దారుణాలే జరుగుతయి..ఒక గూండా సీఎం సీటులో కూర్చుంటే ప్రజాస్వామ్యం నిరంకుశంగా మారుతది. -కేటీఆర్

హైదరాబాద్, జూన్ 21 (నమస్తేతెలంగాణ): తమ నోటికాడి బువ్వ గుంజుకోవద్దని ప్రాధేయపడ్డ బూర్గంపాడు గిరిజన మహిళలను చీరలు చింపి కొట్టడం దుర్మార్గమని, సీఎం రేవంత్‌రెడ్డి అధికార మదానికి, నిరంకుశ విధానానికి, రాక్షస మనస్తత్వానికి, నైతిక పతనానికి ఇది నిదర్శనమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం ఇరవైండిలో గిరిజన మహిళలపై అటవీశాఖ అధికారుల అమానుష దాడిని కేటీఆర్ శుక్రవారం ఎక్స్ వేదికగా ఖండించారు. సీఎం రేవంత్ ప్రైవేట్ సైన్యంలా మారిన అటవీశాఖ అధికారులు మహిళలను వివస్త్రలను చేసి దాడికి దిగడం దారుణమని మండిపడ్డారు. ఆడబిడ్డల ఆత్మగౌరవంపై దాడి కాంగ్రెస్ సర్కారు అనాగరిక చర్యలకు పరాకాష్ట అని అభివర్ణించారు. భూముల నుంచి అడవి బిడ్డలను వెళ్లగొట్టాలనుకోవడం ప్రజాస్వామిక స్ఫూర్తికి పాతరేయడమేనని విరుచుకుపడ్డారు.

బుల్డోజర్ గుర్తు పెట్టుకోండి

రాహుల్ నేతృత్వంలో రేవంత్ కనుసన్నల్లో రాష్ట్రంలో బుల్డోజర్ సంస్కృతి కొనసాగుతున్నదని కేటీఆర్ విమర్శించారు. ప్రశ్నిస్తున్న వారిపై బుల్డోజర్లను ఉసిగొల్పడం రేవంత్ సర్కారుకే చెల్లిందని, అందుకే కాంగ్రెస్ పార్టీ హస్తానికి బదులు బుల్డోజర్‌ను గుర్తుగా పెట్టుకోవాలని చురకలంటించారు. మానవీయ విలువలకు ఘోరీ కట్టిన ఇరవైండి ఘటనపై రాహుల్, మల్లికార్జున్ ఖర్గే క్షమాపణలు చెప్పాలని, బాధ్యులైన అధికారులను విధుల నుంచి తొలగించాలని, అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. బాధితులకు బీఆర్ఎస్ పక్షాన అండగా ఉంటామని అభయమిచ్చారు. వారి తరపున న్యాయపోరాటం చేస్తామని భరోసా ఇచ్చారు.

> రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకొని రాహుల్‌గాంధీ ప్రవచిస్తున్న న్యాయం, సమానత్వమంటే అమాయకులైన గిరిజన మహిళలను వివస్త్రలను చేయడం.. వారిపై దాడులకు దిగడమేనా? రాహుల్ నేతృత్వంలో.. రేవంత్ కనుసన్నల్లో రాష్ట్రంలో బుల్డోజర్ సంస్కృతి కొనసాగుతున్నది. ప్రశ్నిస్తున్న వారిపైకి బుల్డోజర్లను ఉసిగొల్పడం రేవంత్ సర్కారుకే చెల్లింది. అందుకే కాంగ్రెస్ పార్టీ హస్తానికి బదులు బుల్డోజర్‌ను గుర్తుగా మార్చుకోవాలి. -కేటీఆర్

మేడిగడ్డకు ఓ నీతి.. ఎస్ఎల్‌బీసీకి ఓ రీతి

- ఇదీ కాంగ్రెస్ సర్కారు ద్వంద్వ నీతి
- బరాజ్ గ్రౌటింగ్ చేసిన ఈఎన్సీపై వేటు
- కంపెనీతో చేయించలేదని నిలదీత
- ఎస్ఎల్‌బీసీ సొరంగం కూలిన ఘటనలో ఒప్పందానికి విరుద్ధంగా.. పనులన్నీ నెత్తికెత్తుకున్న రాష్ట్ర ప్రభుత్వం



హైదరాబాద్, జూన్ 21 (నమస్తే తెలంగాణ): మేడిగడ్డ బరాజ్ మరమ్మతులు, టెస్టులు నిర్మాణ ఏజెన్సీనే చేయాలి అని పట్టుబడుతున్న సర్కారు మరోవైపు ఎస్ఎల్‌బీసీపై అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నది. నిర్మాణ ఏజెన్సీపై ఏ మాత్రం భారం పడకుండా సర్కారే అన్నింటినీ చక్కబెడుతున్నది. ఖర్చులన్నీ భరిస్తున్నది. అక్కడివరకు బాగానే ఉన్నా ప్రభుత్వ ఖర్చుతో మేడిగడ్డ బరాజ్ గ్రౌటింగ్‌ను ఎందుకు నిర్వహించారని ఏకంగా ఈఎన్సీ అనిల్‌కుమార్ బదిలీ వేటు వేసింది. దీంతో కాంగ్రెస్ సర్కారు ద్వంద్వనీతిపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

మేడిగడ్డకో నీతి..

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బరాజ్‌లోని 7వ బ్లాక్‌లో 20వ నంబర్ పిల్లర్ కుంగుబాటు, అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల్లోని సాంకేతిక లోపాలపై ఎన్‌డీఎస్‌ఏ తొలుత గతేడాది మేలో ప్రాథమిక నివేదికను అందించింది. వర్షాకాలంలో బరాజ్‌లకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా ఉండేందుకు గేట్లన్నీ తెరిచి పెట్టాలని, నీటి ప్రవాహం సాఫీగా ఉండేలా చూడాలని, దెబ్బతిన్న, కొట్టుకుపోయిన సీసీ బ్లాక్‌లను రిప్లేస్ చేయాలని, తదితర రక్షణ చర్యలను చేపట్టాలని సూచించింది. మరోవైపు ఎన్‌డీఎస్‌ఏ సిఫారసు చేసిన పనులను క్షేత్రస్థాయిలో అమలుచేస్తూ పర్యవేక్షించేందుకు, ప్రాజెక్టుపై అధ్యయనం చేసేందుకు ఇరిగేషన్‌శాఖతోపాటు, శాఖతో సంబంధంలేని వివిధ విభాగాలకు చెందిన విషయ నిపుణులతో వేర్వేరుగా కమిటీలను వేయాలని జస్టిస్ పీసీ ఘోష్ ప్రభుత్వానికి సూచించారు. అందులో భాగంగా ప్రభుత్వం సైతం అప్పటి ఈఎన్సీ అనిల్‌కుమార్ నేతృత్వంలో ఇరిగేషన్ అధికారులతో ఒక కమిటీని ఏర్పాటుచేసింది. ఆ కమిటీ క్షేత్రస్థాయిలో పర్యటించి బరాజ్‌ల రక్షణ చర్యలను చేపట్టాలని అధికారులను ఆదేశించింది. 7వ బ్లాక్‌లో పిల్లర్ దిగువ ఏర్పడిన బొయ్యారాన్ని పూడ్చాలని సూచించింది. కమిటీ సిఫారసులతో అధికారులు సదరు పనులను పూర్తిచేశారు. ఆ బిల్లులను మంజూరు చేయాలని ఇరిగేషన్‌శాఖ ప్రతిపాదనలు పంపింది. అయితే ఎన్‌డీఎస్‌ఏ సిఫారసు చేసిన పనులన్నీ బరాజ్ నిర్మాణ ఏజెన్సీ ఎల్‌అండ్‌టీతోనే ఎందుకు చేయించలేదని, ప్రభుత్వ ఖర్చుతో ఎందు కు చేయించారంటూ అధికారులపై సర్కారు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. ఈ నేపథ్యంలోనే తాజాగా ఈఎన్సీ అనిల్‌కుమార్‌పై ఏకంగా బదిలీ వేటు వేసింది. మరోవైపు ఎల్‌అండ్‌టీ కొత్తగా ఆయా పనులకు అగ్రిమెంట్ చేసుకోవాల్సిందేనని చెప్తున్నది.

ఎస్ఎల్‌బీసీపై మరో రీతి..

కాంగ్రెస్ సర్కారు ఎస్ఎల్‌బీసీ ఘటనలో మాత్రం పూర్తి భిన్నంగా వ్యవహరిస్తున్నది. ఎస్ఎల్‌బీసీ (శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్) ఇన్‌లెట్ సొరంగం గత ఫిబ్రవరిలో కూలిపోయిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 8మంది కార్మికులు ప్రాణాలను కోల్పోయారు. ఇద్దరి మృతదేహాలను వెలికితీయగా, ఇప్పటికీ ఆరుగురు కార్మికుల అచూకీని గుర్తించాల్సి ఉంది. ఎస్ఎల్‌బీసీ పనులను పూర్తిగా ఈఎంసీ విధానంలోనే అప్పగించింది. సొరంగానికి సంబంధించిన ప్రతిదీ నిర్మాణ ఏజెన్సీనే పూర్తిగా భరించాలి. ఇది కాంట్రాక్టు అగ్రిమెంట్‌లోనే ఉంది. కానీ సర్కారే ఇన్‌లెట్ ప్రమాద ఘటనను పూర్తిగా తలకెత్తుకున్నది. నిర్మాణ ఏజెన్సీపై ఏమాత్రం భారం పడకుండా అన్ని పనులనూ ప్రభుత్వ ఖర్చులతో నిర్వహిస్తున్నది. అన్ని విభాగాలతో రెస్క్యూ చర్యలను ప్రభుత్వ ఖర్చుతోనే నిర్వహించింది. తదుపరి పనులను కొనసాగించేందుకు కావాల్సిన పరీక్షలను కూడా సర్కారు ఖర్చుతోనే చేపట్టేందుకు సిద్ధమైంది. విదేశాల నుంచి పరికరాలను తెప్పించేందుకు సమాయత్తమైంది. వాస్తవంగా ఆ పనులన్నీ ఏజెన్సీనే సొంత ఖర్చుతో చేయాలి.

జూబ్లీహిల్స్ బీఆర్ఎస్‌దే!

మొదటిపేజీ తరువాయి...

చేస్తానని ప్రకటించాడని, ఆయనపై మీ అభిప్రాయం ఏమిటన్న ప్రశ్నకు.. ఆయన ఎన్నిసార్లు ఓడిపోతాడంటూ వ్యంగ్యంగా స్పందించినట్టు తెలిసింది. ఈ సర్వే రిపోర్టును చూసిన హస్తం ముఖ్యులు బిత్తరపోయినట్టు సమాచారం. ఈ నేపథ్యంలో టికెట్ కోసం వస్తున్నవారిపై ఆగ్రహం వ